


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 242 | బుధవారం 03- సెప్టెంబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695


## కల్వకుంట్ల కుటుంబంలో అధికార పంచాయితీ : బీజేపీ



**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కవిత సస్పెన్షన్‌పై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. కవిత సస్పెన్షన్ బీఆర్ఎస్ అంతర్గత వ్యవహారంగా ఆయన చెప్పుకొచ్చారు. కాళేశ్వరంలో అవినీతి జరిగింది వాస్తవం.. ఆ అవినీతి సొమ్ము పంపకంలో తేడాలు వచ్చాయి.

## ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దన్నందుకు..తల్లితో గొడవ, ఆత్మహత్య

ఆన్‌లైన్‌గేమ్స్‌కు అలవాటు పడి తొమ్మిదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణంలోని లింగం పేటకు చెందిన విష్ణువర్ధన్ (15) ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడి తరచూ మొబైల్‌లో మునిగిపోతున్నాడు.



# బీఆర్ఎస్ పార్టీ నుండి కవిత సస్పెండ్



- ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా!
- తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి పేరుతో కవిత కొత్త పార్టీ?
- కేసీఆర్ కుమార్తెపై క్రమశిక్షణ చర్యలు – పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు శిక్ష
- జాగృతి శ్రేణుల భవితవ్యం ఏమిటి? – కవితకు మద్దతా, బీఆర్ఎస్‌కే విశ్వాసమా?
- లిక్కర్ స్కామ్‌లో వాదించిన భరత్‌కే కవిత సస్పెన్షన్ బాధ్యత

**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** అందరూ ఊహించిందే జరిగింది. పార్టీపై, పార్టీ నేతలపై ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితపై వేటు పడింది. పార్టీ లైన్ దాటారని ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున, అధిష్టానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిందని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు కవితను తక్షణం పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల బాధ్యులు సోమ భరత్‌కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి టి.రవీందర్‌రావు పేరుతో మంగళవారం అధికారిక ప్రకటన వెలువడింది. కవితను సస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం తీసుకోవడంతో ఆమె అడుగులు ఎటువైపు అనేది ఆసక్తికరంగా మారింది.

### బీఆర్ఎస్‌కు పోటీగా సొంత పార్టీ?..

గత కొంతకాలంగా పార్టీ పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న కవిత తనను సస్పెండ్ తన పరిస్థితి ఏంటి అనే విషయంలో మొదటి నుంచి స్పష్టతతో ఉన్నట్లు తెలుస్తోంది. సొంత పార్టీ పెట్టేందుకు ఆమె ఇప్పటికే రంగం సిద్ధం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. బీసీ అజెండాతో కార్యక్రమాలు చేస్తున్న కవిత తన పార్టీ పేరులోనూ అదే నినాదం స్ఫురించేలా 'తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి' పేరును కవిత ఫిక్స్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే టీఆర్ఎస్ పేరును సైతం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. టీఆర్ఎస్ పేరుతో కొత్త పార్టీని స్థాపించడం ద్వారా ఇప్పటికే ఆ పేరు ప్రజల్లో మంచి గుర్తింపు ఉండటం, తనను సస్పెండ్ చేసిన బీఆర్ఎస్‌పై రివేంజ్ తీర్చుకునేలా వ్యూహాత్మకంగా కవిత అడుగులు వేయబోతున్నట్లు తెలుస్తోంది.

## కేసీఆర్, హరీష్ రావుకు హైకోర్టులో భారీ ఊరట!



**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి హరీష్‌రావు పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

## మనల్ని ఎవరూ ఆపలేరు.. వృద్ధిరేటుపై ప్రధాని మోదీ



**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భారత్ పై అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ఎన్ని సవాళ్లు ఎదురైనా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించిందని చెప్పారు. దేశ ఆర్థికవ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఢిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన 'సెమీకాన్ ఇండియా 2025' సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## డైలాగ్స్ వద్దు దోషులు మీరే

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ఎంపీ డీకే అరుణ సెటైర్లు



## 'ఉచిత విద్యుత్' పథకం వైఎస్ఆర్ పేటెంట్..

### డిప్యూటీ సీఎం భట్టి ఆసక్తికర వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** "ఉచిత విద్యుత్" పథకం వైఎస్ఆర్ పేటెంట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ స్మారక అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితర నాయకులు పాల్గొన్నారు. వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డును అందుకున్న డాక్టర్ సుభాష్ పాలేకర్, డాక్టర్ సి.సుధా, డాక్టర్ నాగేశ్వరరావు లకు భట్టి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మామ, అల్లుడు వాటా ఎంత?..

### సీబీఐ విచారణలో తేలుతుంది!

**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో మామ కేసీఆర్ వాటా ఎంత?, అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత?, ఇతరుల వాటా ఎంత? అనేది సీబీఐ విచారణలో తేలుతుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాళేశ్వరంలో కర్త, కర్మ, క్రియ అని తానే అని చెప్పుకున్న కేసీఆర్.. అవినీతికి కూడా బాధ్యత వహించాల్సిందే అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత మాటలతో కాళేశ్వరంలో అవినీతి జరిగిందని స్పష్టంగా తేలిపోయిందన్నారు. కేసీఆర్ కుటుంబం దొంగల ముఠా అని.. వాటాల పంపకాల తేడాతోనే గులాబీ బాస్ కుటుంబంలో అంతర్గత కుమ్ములాట మొదలయిందన్నారు. కేసీఆర్ ఆజ్ఞ లేనిదే కుటుంబంలో చీమ కూడా కదలని పరిస్థితి అని మహేశ్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. గాంధీభవన్‌లో మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. 'కల్వకుంట్ల కవిత పాత్రతో కేసీఆర్ కుటుంబం కొత్త నాటకానికి తెరదేశారు.



## వైఎస్సార్ స్ఫూర్తితోనే మా పాలన.. ఆయన ఆశయాలను కొనసాగిస్తాం

**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఎన్ని ఆటంకాలు వచ్చినా.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్లోరైడ్ వల్ల జీవించలేని పరిస్థితులు ఉన్న నల్గొండ జిల్లాను మార్చాలని దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి భావించారని.. ఇందులో భాగంగానే నల్లగొండ జిల్లాకు తాగు, సాగు నీరు అందించే లక్ష్యంతో ఎస్ఎల్ బీసీ టన్నెల్ పనులు చేపట్టారని గుర్తు చేశారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఎస్ఎల్ బీసీ టన్నెల్ పనులను పక్కకు పెట్టిందని..



పదేళ్ల పాటు పనులు ఆగిపోవడంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగిందని అన్నారు. ఇదే విధంగా.. తుమ్మడిహెట్టి దగ్గర ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ నిర్మించి రంగారెడ్డి జిల్లాకు నీరు ఇవ్వాలని వైఎస్ఆర్ సంకల్పించారు. కానీ గత బీఆర్ఎస్ సర్కార్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రంగారెడ్డి జిల్లాను నిర్వీర్యం చేశారని ఫైర్ అయ్యారు. మంళవారం హైదరాబాద్ లోని హోటల్ దస్పల్లాలో వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించారు.


## మనుషులను చంపితే నక్సలిజం పోదు...

### బండి సంజయ్‌కి మల్లు రవి కౌంటర్



**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మనుషులను చంపినంత మాత్రానా దేశంలో నక్సలిజం పోదని ఎంపీ మల్లు రవి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నక్సలైట్ల సానుభూతి పరుడు జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆయన కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నక్షలైట్లకు ఫిలాసఫీ ఉందని మాత్రమే రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. దేశంలోని ప్రతి పౌరుడికి అభివృద్ధి ఫలాలు అందాలనే వాళ్ల ఆకాంక్ష అని మాత్రమే కామెంట్ చేశారని తెలిపారు. పేద ప్రజల పిల్లలకు ఆర్థికంగా, సామాజికంగా లాభం జరగాలనేదే తమ ప్రయత్నమని అన్నారు.

## మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆర్ఎస్ కూలింది.



**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఅరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# డైలాగ్స్ వద్దు దోషులు మీరే

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ఎంపీ డీకే అరుణ సెటైర్లు



**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కాళేశ్వరం అవినీతిని బయటకు తీయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని తెలంగాణ బీజేపీ ఎంపీ డీకే అరుణ విమర్శించారు. ఆ పార్టీ వ్యవహారం చూస్తుంటే.. అవినీతికి పాల్పడిన వాళ్లను కాపడుతున్నట్లే ఉందన్నారు. మహబూబ్ నగర్ బీజేపీ జిల్లా కార్యాలయంలో అరుణ మీడియాతో మాట్లాడారు 'కాళేశ్వరం విషయంలో మేము ముందే సీబీఐ ఎంక్వైరీ అంటే ఉలకలేదు, పలకలేదు. మీరు వేసిన కమిషన్ నివేదికలో ఏం తెల్చారు.. ఎవరిని దోషులుగా చూపారో ఎందుకు బయట పెట్టలేదు.? అంతన్నారు, ఇంతన్నారు.. చేసేదేమి లేక సీబీఐ ఎంక్వయిరీ అంటున్నారు. ఇదంతా బీఆర్ఎస్ కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందం లా కనిపిస్తోంది. దొంగలు దొంగలు కలిసి గుట్టలు పంచుకున్నట్లు ఉన్నది.' అంటూ అరుణ రేవంత్ సర్కారుని ఎద్దేవా చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని స్వయంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితనే ఒప్పుకుంటుందని చెప్పిన డీకే అరుణ.. ' డైలాగ్స్ వద్దు.. దోషులు మీరే. కానీ.. కేసీఆర్ కు సంబంధం లేదంట.. ఇదెక్కడి చోద్యం. ఈ రాష్ట్రాన్ని 10 ఏళ్ల పాటు ఏలింది వాళ్ళ కుటుంబమే కదా. బీఆర్ఎస్ లో ఉన్న కేసీఆర్ ఫ్యామిలీ మొత్తానికి కాళేశ్వరం అవినీతిలో సంబంధం ఉన్నది' ఇది ఎవ్వరు కాదనలేని నిజం అంటూ అరుణ వ్యాఖ్యలు చేశారు.

# వైఎస్సార్ స్ఫూర్తితోనే మా పాలన..

## ఆయన ఆశయాలను కొనసాగిస్తాం

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యి.. సుభాష్ పాలేకర్ కు వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రసాయన ఎరువుల కొనుగోలు రూపంలో మన లక్షల కోట్ల సంపద విదేశాలకు వెళ్తుందని.. మన సంపద విదేశాలకు వెళ్లొద్దంటే రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని పిలుపునిచ్చారు. సుభాష్ పాలేకర్ స్ఫూర్తిగా రైతులు సేంద్రీయ ఎరువును ఉపయోగించాలని సూచించారు.

ఉచిత విద్యుత్ అంటే వైఎస్ఆర్:

ఇవాళ ఉచిత విద్యుత్ ఎవరిచ్చినా జనం వైఎస్ఆర్ నే గుర్తుకు తెచ్చుకుంటారని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. భవిష్యత్ లోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేశారని కొనియాడారు. వైఎస్ తీసుకొచ్చిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదన్నారు. ఇవాళ ఎవరూ అధికారంలోకి రావాలన్న ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందేనన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనిసాగిస్తుందని చెప్పారు. రూపాయికి కిలో బియ్యం స్థానంలో ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రుణమాఫీ అమలు చేశామని.. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేశామని గుర్తు చేశారు.

ఈ తరానికి ఒకే వైఎస్ఆర్.. ఒకే కేవీపీ:

ఈ తరానికి ఒకే వైఎస్ఆర్, ఒకే కేవీపీ రామచంద్రరావు ఉంటారని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. జీవితాంతం ఒక మిత్రుడికి తోడుగా ఉండి.. అన్నీ చేసి పెట్టడం గొప్ప విషయమని ప్రశంసించారు. నేను మీకు కేవీపీ రామచంద్రరావును అవుతానని కొందరు నాతో అంటుంటారు. కానీ ఈ తరానికి ఒకే వైఎస్ఆర్, ఒకే కేవీపీ ఉంటారని వాళ్లతో నేను చెప్తుంటానన్నారు సీఎం రేవంత్. కేవీపీ కావడం అంత తేలికైన విషయం కాదని.. ఎవరూ అలా ట్రై చేయొద్దని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ రోజుల్లో మనం కొంచెం పక్కకు జరిగితే మన సీట్లో కూర్చొవడానికి ప్రయత్నించేవాళ్లు ఎక్కువ ఉన్నారని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

# ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దన్నందుకు..తల్లితో గొడవ ఆపై విద్యార్థి ఆత్మహత్య

**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఆన్‌లైన్‌గేమ్స్‌కు అలవాటు పడి తొమ్మిదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణంలోని లింగంపేటకు చెందిన విష్ణువర్ధన్ (15) ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడి తరచూ మొబైల్‌లో మునిగిపోతున్నాడు. ఈ క్రమంలో ఆన్‌లైన్ గేమ్స్‌ను పక్కన పెట్టి చదువుపై దృష్టిసారించాలని విష్ణువర్ధన్‌ను అతని తల్లి మందలించింది. దీంతో తల్లిపై తిరగబడి,దాడి చేశాడు. అనంతరం ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దుర్ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# కేసీఆర్ కుటుంబం అష్ట దిగ్బంధనంలో ఉంది..

## ఎమ్మెల్యే వేముల వీరేశం



**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కేసీఆర్ కుటుంబం అష్ట దిగ్భందనంలో ఉందని, వారు భయంతో కోర్టులకు పరుగులు పెడుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. అపర మేధావి అయిన కేసీఆర్ విచారణకు ఎందుకు భయపడుతున్నారని, అవినీతి జరగలేదని కేసీఆర్ భావిస్తే అసెంబ్లీకి ఎందుకు రాలేదని, ఆయన మోహం చాటేయడంతోనే ఆయన అవినీతికి పాల్పడినట్లుగా అర్థం అవుతోందని వీరేశం అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ మీడియా సెంటర్‌లో మీడియాతో వేముల వీరేశం మాట్లాడుతూ కేసీఆర్ నేరం చేయకపోతే విచారణ సంస్థలకు ఎందుకు జంకుతున్నారని అన్నారు. ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.12 వేల కోట్ల ఖర్చు చేసిన తర్వాత రద్దు చేసి కాళేశ్వరం తీసుకువచ్చారని, పీసీ ఘోష్ కమిషన్ నివేదికను చెత్త బుట్టలో వేయాలని, సీబీఐ విచారణను ఆపాలని కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారని వీరేశం ఆరోపించారు.

కాళేశ్వరంపైన అత్యంత పారదర్శకంగా అసెంబ్లీలో చర్చ జరిగిందని, బీఆర్ఎస్ పార్టీకి రూ.వెయ్యి కోట్ల డిపాజిట్లు, వేల కోట్ల అవినీతి డబ్బు ఉందని, పంపకాల్లోనే పంచాయితీ వచ్చిందని ఆయన ఆరోపించారు. కోర్టు ఇచ్చింది బ్రేక్ మాత్రమే కేసీఆర్ నేరాలకు ప్రజలు ఎప్పుడో తీర్పు ఇచ్చారని తెలిపారు. సీబీఐ విచారణ ఇంకా ప్రారంభం కాకుండానే కాళేశ్వరంలో అవినీతి జరిగిందని కవిత తేల్చి చెప్పిందని, హరీష్‌రావు, సంతోష్ రావు అవినీతి చేశారని కవిత మొదటి సాక్ష్యం చెప్పారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే హరీష్ రావు గతంలో పని చేశారని, కేసీఆర్ డైరెక్షన్‌లోనే అవినీతి జరిగిందన్నారు. నిజాం కట్టిన పోచారం ప్రాజెక్టుపై నుంచి వరద పోయినా నిటారుగా నిలబడిందని, కాళేశ్వరం కట్టి ఐదేళ్లు కాకుండానే కూలిపోయిందని ఆయన విమర్శించారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును ఇతర దేశాల్లో కడితే చర్యలు అత్యంత తీవ్రంగా ఉండేవని, లక్ష కోట్ల అవినీతికి పాల్పడిన వాళ్లను ఏం చేయాలని అనిల్ రెడ్డి ప్రశ్నించారు.

# కేసీఆర్, హరీష్ రావుకు హైకోర్టులో భారీ ఊరట!

మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్ల విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

# బీఆర్ఎస్ పార్టీ నుండి కవిత సస్పెండ్

మొదటి పేజీ తరువాయి



ఎమ్మెల్సీ పదవికి రాజీనామా?..

పార్టీ తనపై వేటు వేయడంతో కవిత తన ఎమ్మెల్సీ పదవికి సైతం రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. బీఆర్ఎస్ ద్వారా వచ్చిన పదవిలో ఉంటూ బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం ద్వారా ప్రత్యర్థులకు అవకాశం ఇచ్చినట్లు అవుతందని, అందుకే పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు పక్కా కార్యాచరణ సిద్ధం చేసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. తాజా పరిణామాల నేపథ్యంలో ఇప్పుడు తెలంగాణ జాగృతి అడుగులు ఎటువైపు అనేది ఆసక్తిగా మారింది. ఇప్పటి వరకు కవిత వెంట నడిచిన జాగృతి శ్రేణులు ఇకపై ఆమె బాటలోనే నడుస్తారా? లేక బీఆర్ఎస్ వైపు నిలుస్తారా? అనేది వేచి చూడాలి.

లిక్కర్ స్కామ్‌లో వాదించి.. సస్పెండ్ చేసి..

కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ వెలువడిన అధికారిక ప్రకటన అందరినీ ఆశ్చర్యం కలిగిస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ విచారణలో కవిత తరఫున అడ్వొకేట్ సోమ భరత్ వాదనలు వినిపించారు. ఆ సోమ భరత్ ఇప్పుడు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల బాధ్యుడి హోదాలో కవితను పార్టీ నుండి సస్పెండ్ చేశారు. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# కల్వకుంట్ల కుటుంబంలో అధికార పంచాయితీ : బీజేపీ



**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కవిత సస్పెన్షన్‌పై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. కవిత సస్పెన్షన్ బీఆర్ఎస్ అంతర్గత వ్యవహారంగా ఆయన చెప్పుకొచ్చారు. కాళేశ్వరంలో అవినీతి జరిగింది వాస్తవం.. ఆ అవినీతి సొమ్ము పంపకంలో తేడాలు వచ్చాయి. అందుకే ఈ విషయాలన్నీ బయటపడుతున్నాయని రామచందర్‌రావు వ్యాఖ్యానించారు. “బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని దోపిడీ చేశారు. కాళేశ్వరంలో అవినీతిపై కవిత మాటలను ప్రజలు అర్థం చేసుకోవాలి. ఇదే విషయం బీజేపీ చెబితే రాజకీయం అంటారు” అని రామచందర్‌రావు పేర్కొన్నారు.

# మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆర్ఎస్ కూలింది

**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. కాగ్ కూడా అవినీతి జరిగింది, లోపాలు ఉన్నాయాని చెప్పిందని స్పష్టం చేశారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి అనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు.

ఇరువురు తెలంగాణ ఆస్తులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బలిపశువును చేసారని కవిత అంటున్నారు, అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# 'ఉచిత విద్యుత్' పథకం వైఎస్ఆర్ పేటెంట్..

## డిప్యూటీ సీఎం భట్టి ఆసక్తికర వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** “ఉచిత విద్యుత్” పథకం వైఎస్ఆర్ పేటెంట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ స్మారక అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితర నాయకులు పాల్గొన్నారు. వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డును అందుకున్న డాక్టర్ సుభాష్ పాలేకర్, డాక్టర్ సి.సుధా, డాక్టర్ నాగేశ్వరరావు లకు భట్టి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలు, కాంగ్రెస్ భావజాలాన్ని ప్రజా ప్రభుత్వం పూర్తిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా భట్టి వెల్లడించారు. వైఎస్ఆర్ చేపట్టిన ప్రతి సామాజిక సంక్షేమ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఉచిత విద్యుత్ పథకం వైఎస్ పేటెంట్, దేశంలో ఆ ఐడియాను ప్రజలకు అందించిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు. రైతు సంక్షేమ కార్యక్రమాలు మూడు నెలల్లోనే 21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి, 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా కింద అన్నదాతలకు జమ చేశామని వెల్లడించారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు వడ్డీలేని రుణాలు ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తూ వారి భావాలు ఆలోచనలను ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు.

# మనుషులను చంపితే నక్సలిజం పోదు..

## బండి సంజయ్‌కి మల్లు రవి కౌంటర్



**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మనుషులను చంపినంత మాత్రానా దేశంలో నక్సలిజం పోదని ఎంపీ మల్లు రవి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నక్సలైట్ల సానుభూతి పరుడు జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆయన కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నక్సలైట్లకు ఫిలాసఫీ ఉందని మాత్రమే రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. దేశంలోని ప్రతి పౌరుడికి అభివృద్ధి ఫలాలు అందాలనే వాళ్ల ఆకాంక్ష అని మాత్రమే కామెంట్ చేశారని తెలిపారు. పేద ప్రజల పిల్లలకు ఆర్థికంగా, సామాజికంగా లాభం జరగాలనేదే తమ ప్రయత్నమని అన్నారు. ఇందులో భాగంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని అన్నారు.

నక్సలైట్లకు ఫిలాసఫీ ఉంది కాబట్టే నాడు సీఎంగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారితో చర్చలు జరిపాడని తెలిపారు. బీజేపీకి ధనవంతుల పార్టీ.. బిజినెస్ పార్టీ అనే పేరుందని అన్నారు. మనుషులను చంపినంత మాత్రానా నక్సలిజం పోదని విషయాన్ని బండి సంజయ్ గుర్తించాలని హితవు పలికారు. ముందు ఎక్స్ట్రీమిజానికి, నక్సలిజానికి తేడా ఎంటో తెలుసుకోవాలని అన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో సల్వాజుడుం వాళ్లు చంపుకునే వ్యవస్థను సుదర్శన్ రెడ్డి వ్యతిరేకించారని గుర్తు చేశారు. అది ప్రజల కోసం ఇచ్చిన స్టేట్‌మెంట్ అని అన్నారు. 14 సార్లు రివ్యూ చేసి అది పర్ఫెక్ట్ జడ్జిమెంట్ అంటూ అందరూ ఒప్పుకున్నారని కొనియాడారు. ఇకనైనా బండి సంజయ్, అమిత్ షాలు రేవంత్ రెడ్డి, ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని విమర్శలు చేయడం మానుకోవాలి మల్లు రవి అన్నారు.

# మనల్ని ఎవరూ ఆపలేరు..

## వృద్ధిరేటుపై ప్రధాని మోదీ



**న్యూస్ డెస్క్, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భారత్ పై అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ఎన్ని సవాళ్లు ఎదురైనా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించిందని చెప్పారు. దేశ ఆర్థికవ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఢిల్లీలోని బశోభూమిలో నిర్వహించిన 'సెమీకాన్ ఇండియా 2025' సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందని ప్రధాని చెప్పారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని, ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత లాంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్ త్వరలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించనుందని ప్రధాని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని అన్నారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నామని ప్రపంచదేశాలు చెప్పుకునే రోజు త్వరలోనే రానుందని చెప్పారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు.ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదని చెప్పారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# మామ, అల్లుడు వాటా ఎంత?..

## సీబీఐ విచారణలో తేలుతుంది!

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ కుటుంబం దొంగల ముఠా. వాటాల పంపకాల తేడాతోనే ఆ కుటుంబంలో అంతర్గత కుమ్ములాట మొదలైంది. కవిత రూపంలో కేసీఆర్‌ను రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. కవిత చిలక పలుకులు పలుకుతున్నారు. కేసీఆర్ ఆజ్ఞ లేనిదే ఆ కుటుంబంలో చీమ కూడా కదలని పరిస్థితి. కవిత చెప్పిన మాటలు నిజమైతే.. ఆరోజు హరీష్ రావుపై చర్యలు ఎందుకు తీసుకోలేదు. కాళేశ్వరం అవినీతి మీద పీసీ ఘోష్ గారు పరిపూర్ణంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీశారు. సమగ్ర విచారణ జరిపి కేసీఆర్, హరీష్ రావులను దోషులుగా తేల్చారు. పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో చర్చ అనంతరం సీబీఐకి అప్ప జెప్పడం జరిగింది. కాళేశ్వరం కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం మారిందని బీజేపీ నేతలు అనేక సార్లు మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాదర్శకత్వంగా పనిచేస్తుంటే.. బీఆర్ఎస్, బీజేపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ పాపలను వెలుగుతీస్తూ ప్రక్షాళన చేస్తుంటే బీజేపీ ఆ పార్టీ తరఫున వకాల్తా పుచ్చుకుంటోంది' అని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు.

'కాళేశ్వరంలో కర్త, కర్మ, క్రియ అని తానే అని చెప్పుకున్న కేసీఆర్.. అవినీతికి కూడా బాధ్యత వహించాల్సిందే. ఎమ్మెల్సీ కవిత మాటలతో కాళేశ్వరంలో అవినీతి జరిగిందని తేలిపోయింది. కాళేశ్వరం అవినీతిలో మామ కేసీఆర్ వాటా ఎంత?, అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత?, ఇతరుల వాటా ఎంత? అనేది సీబీఐ విచారణలో తేలుతుంది. బీఆర్ఎస్ మొదటి దఫా ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా హరీశ్ రావు తప్పు చేస్తే.. కేసీఆర్ బాధ్యతాయుతంగా ఎందుకు చర్యలు తీసుకోలేదు. అప్పుడే కవిత ఎందుకు మాట్లాడలేదు?. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని కవిత అన్నారు, ఆ దెయ్యాలు ఎవరో ఆమె చెప్పాలి. మొన్నటి వరకు కేటీఆర్ మీద ఆరోపణలు చేసిన కవిత అస్త్రాన్ని హరీష్ రావుపై మరల్చడం వెనక ఆంతర్యం? ఏంటి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇప్పుడు రండి.. కాళేశ్వరం బంతి సీబీఐ కోర్టులోకి వచ్చింది, నిజాలు నిగ్గు తేలాల్సిన అవసరం ఉంది. చెట్లు అమ్ముకునే శాఖ ఇస్తే వందల కోట్లు దోచుకున్న పరిస్థితి. భూముల అమ్మకాల పేరిట, అప్పనంగా ప్రభుత్వ భూములను లాక్కున్నారు. బీఆర్ఎస్ హయంలో అన్ని రకాలుగా ఖజానాను కొల్లగొట్టిన ఘనత కేసీఆర్ కుటుంబందే. కాళేశ్వరంలో నాణ్యత లోపం, ఇరిగేషన్ అధికారులు మాటలు లెక్కచేయకుండా అన్ని తానై కేసీఆర్ వ్యవహరించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని నిర్ధారించిన జస్టిష్ ఘోష్ కమిటీ.. కేసీఆర్, హరీశ్ రావుతో సహా పలువురిని తప్పుపట్టింది. ఇప్పుడు సీబీఐ విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు.

'ఒకవేళ వేగవంతంగా విచారణ చేయకుండా సాగదీస్తే.. ఇప్పటికే పలుమార్లు అవగాహన కుదుర్చుకున్న బీజేపీ, బీఆర్ఎస్ మరోసారి కూడబలుకున్నాయని నిరూపితమవుతుంది. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం హరీశ్‌రావు చేశారు. కాళేశ్వరం అవినీతిలో హరీష్ రావుతో పాటు కేటీఆర్, కవిత, అప్పటి కొంతమంది ఎమ్మెల్యేల పాత్ర ఉంది. కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంది కాబట్టే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకి సంబంధించి బిల్లులను తీసుకొచ్చాం. బీజేపీ ముస్లింలను బూచీగా చూపి బీసీల నోటి కాడ ముద్ద లాగేస్తోంది. భావోద్వేగాలను రెచ్చగొట్టే బీజేపీ చివరికి బీసీ బిల్లును కూడా ముస్లింలకు రిజర్వేషన్లు వద్దంటూ బిల్లును అడ్డుకోవాలని చూస్తోంది. బీసీ రిజర్వేషన్ల కోసం అఖిల పక్షంతో కలిసి గవర్నర్ దగ్గరకి వెళితే బీజేపీ ఎమ్మెల్యేలు మొఖం చాటేశారు. తెలంగాణ ప్రజలు ఆలోచించాలి.. బీసీ రిజర్వేషన్ల ఎవరు అడ్డుపడుతున్నారని. బీజేపీ నేతలకు బీసీ నాయకులు అని చెప్పుకునే అర్హత లేదు. కాంగ్రెస్ వెంటపడడానికి తహతహలాడుతున్నారు. రేవంత్ రెడ్డికి ఎవరిని వెనకోసుకోచ్చే పని లేదు. కొన్ని సందర్భాల్లో సీబీఐపై ఆరోపణలు చేసిన మాట వాస్తవం. కానీ కాళేశ్వరం దొంగలకు శిక్ష వేసే అవకాశం వచ్చింది. బీజేపీ నేతలు చిత్త శుద్ధి చాటుకోవాలి' అని మహేశ్ కుమార్ గౌడ్ కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు

### రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్

### అధికారులు లబ్ధిదారులకు పూర్తి సహాయ, సహకారాలు అందించాలి



**ఖమ్మం బ్యూరో, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామాల్లో హౌజింగ్ ఎండి పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో నిర్మాణంలో ఉన్న కె. ఉమ, సిహెచ్. సునీత, వెంకటమ్మ, ఆండాలమ్మ, లలిత, వెంకటరమణమ్మ ల ఇందిరమ్మ ఇండ్లను, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన విజయకుమారి, నరేష్, మమత, రాజ్యం ల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు, నిర్మాణం ఖర్చు, బిల్లులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది, మంజూరు మొదలు ఏ దశలోను అధికారులు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. ఇంతవరకు ఎన్ని విడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మొత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్ఎఫ్టి లో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు, ఇంకనూ అయే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లతో సంతోషం వ్యక్తపరుస్తూ అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్ గా ఏర్పాటు చేసి, ఇటుక, సిమెంట్, ఐరన్, తదితర నిర్మాణ సామాగ్రి బల్క్ గా తక్కువ రేట్ లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌజింగ్ ఎండి పర్యటన సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, ఎంపిడివో లు రామచందర్, శ్రీదేవి, అధికారులు, తదితరులు ఉన్నారు.



# 5న జరిగే టీజేఎఫ్ నగర మహాసభలను జయప్రదం చేయండి

### నగర మహాసభలకు మంత్రి తుమ్మల రాక ▶▶ జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరండి ▶▶ టియుడబ్ల్యూజే

### టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు




**ఖమ్మం బ్యూరో, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఈనెల 5వ తేదీన జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని, ఈ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఖమ్మం నగర కమిటీ, ప్రెస్ క్లబ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరం ముందుండి పోరాడుతుందని, ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్రిడేషన్ ల ప్రక్రియకు కాలయాపన చేయకుండా త్వరితగతిన అక్రిడేషన్లు ఇవ్వాలని, అదే విధంగా హెల్త్ కార్డులను అర్హులైన జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని, యూనియన్ పక్షాన చేపట్టే ఆందోళనలో ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 5 న ఐఎంఏ హాల్లో జరిగే యూనియన్ నగర మహాసభలను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కావున ఈ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, వనం నాగయ్య, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, మందటి రమణ, చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్, నాయకులు సంతోష్, పి.పానకాల రావు, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, అప్పారావు, ఇసాంపల్లి వెంకటేశ్వర్లు, మోహన్, వెంకటకృష్ణ, గోవింద్, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్ , వెంకటరెడ్డి , ప్రభాకర్ రెడ్డి,రోజా, పెంటి వెంకటేశ్వర్లు, కుమార్, ఉపేందర్, ఎస్ డి యాదగిరి, శ్రీధర్, నున్న నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చేతుల మీదుగా పేదల సొంతింటి కల నెరవేరనుంది

### గిరిజన ప్రాంతమైన బెండలపాడులో చారిత్రక ఘట్టం

### పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

### రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం బ్యూరో, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరబోతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం బెడాలపాడు గ్రామంలో జరగబోయే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను గృహనిర్మాణ శాఖ ఎండి వి. పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలపాడు గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టం. ఇది గ్రామ ప్రజలకు సంతోషకరమైన మరియు గుర్తుండిపోయే రోజు అవుతుంది. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి జిల్లా యంత్రాంగంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి అని సూచించారు. మంత్రి అధికారులు గృహప్రవేశ వేడుకలను పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం, గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడంలో ఎలాంటి లోటు లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మాట్లాడుతూ మంత్రి తెలిపారు, మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ, పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్లను మంజూరు చేస్తున్నాం. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఎక్కడైనా అవకతవకలు జరిగినా వాటిని వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటివరకు కొందరిని సస్పెండ్ చేయడం, కేసులను ఏసీబీకి అప్పగించడం కూడా జరిగింది అని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసిన వారికే కాకుండా, రాజకీయాలు, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ పథకం వల్ల జిల్లాలోనే సుమారు 21,500 కుటుంబాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులను ప్రత్యక్షంగా ఉద్దేశించి మాట్లాడి, వారి సంతోషంలో పాలుపంచుకుంటారు అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి, పేదవారి కలలను దెబ్బతీసింది. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహనిర్మాణ శాఖను తిరిగి బలోపేతం చేసి, లక్షలాది పేదలకు గృహాల కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నాం" అన్నారు. ఈ మహత్తర గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి వాకాటి శ్రీహరి, ఇతర సహచర మంత్రులు, శాసనసభ్యులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఈ పరిశీలనలో టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు,ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు కాంగ్రెస్ నేత వడ్డెబోయిన పరామర్శ



**ఖమ్మం బ్యూరో, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కాంగ్రెస్ నాయకులు ,మాజీ కౌన్సిలర్, వంగరు. రామచంద్రం (89) అనారోగ్య సమస్యలతో ఆకస్మికంగా మరణించడం పట్ల, 25వ డివిజన్ లోని వారి నివాసానికి వెళ్లి .25 వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వడ్డే బోయిన నరసింహారావు పార్థివ దేహాన్ని సందర్శించి మూడు రంగుల కండువా కప్పి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి సంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియజేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ, కాంగ్రెస్ వాది అయిన వంగరు రామచంద్రం గారు కాంగ్రెస్ పార్టీలో ఇందిరాగాంధీ హయాం నుంచి పార్టీకి సేవలు అందిస్తూ, కౌన్సిలర్గా ఎన్నికలలో గెలుపొంది ప్రజా సమస్యల కోసం పరిష్కారం చూపే వారని చెప్పారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి నాకు తీరని లోటు అని తీవ్ర ఆవేదనను వెలిబుచ్చారు... సంతాపం తెలిపిన వారిలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పూర్ణ ,నాగిశెట్టి. రాధాకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు బండారు. శ్రీనివాస్, రాకుండే కృష్ణ, ఎలగందుల శ్రీనివాస్, పెంటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# 5వేల మందికి జీపీఓలుగా నియామకం

### ఈ నెల 5న సిఎం చేతుల మీదుగా నియామక పత్రాలు



**హైదరాబాద్ బ్యూరో, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** నూతనంగా నియమితులైన 5000 మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి గారిచే నియామక పత్రాలను అందజేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్ లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై నేడు సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్.టి.సి ఎం.డి ని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో రోడ్డు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సంస్కృతి శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏలూరి రాజేష్ కుమార్ జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధిలో కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్ జన్మదిన వేడుకలు నాగరాజు, యూత్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో నాగరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో తనదైన శైలిలో ముద్ర వేసుకొని కాంగ్రెస్ పార్టీ ఔనిత్యాన్ని చాటుతూ ముందుకు సాగుతున్నారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు అనేకం జరుపుకోవాలని, నిండు నూరేళ్ళు అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో మరెన్నో పదవులు అధిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్, దేవకొండ శ్రీను, అజీజ్, మనోజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చేతుల మీదుగా నెరవేరనున్న పేదవారి సొంతింటి కల

**గిరిజన ప్రాంతమైన బెండలపాడు చారిత్రక ఘట్టం**
**పండుగ వాతావరణంలో నేడు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు**
**హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు**
**రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి**
**పాల్గొన్న హౌసింగ్ ఎండి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు**



**కొత్తగూడెం బ్యూరో, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరబోతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం బెడాలపాడు గ్రామంలో జరగబోయే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను గృహనిర్మాణ శాఖ ఎండి వి.పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలపాడు గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టం. ఇది గ్రామ ప్రజలకు సంతోషకరమైన మరియు గుర్తుండిపోయే రోజు అవుతుంది. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి జిల్లా యంత్రాంగంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి అని సూచించారు. మంత్రి అధికారులు గృహప్రవేశ వేడుకలను పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం, గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడంలో ఎలాంటి లోటు లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మాట్లాడుతూ మంత్రి తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ, పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్లను మంజూరు చేస్తున్నాం. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఎక్కడైనా అవకతవకలు జరిగినా వాటిని వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటివరకు కొందరిని సస్పెండ్ చేయడం, కేసులను ఏసీబీకి అప్పగించడం కూడా జరిగింది అని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసిన వారికే కాకుండా, రాజకీయాలు, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ పథకం వల్ల జిల్లాలోనే సుమారు 21,500 కుటుంబాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులను ప్రత్యక్షంగా ఉద్దేశించి మాట్లాడి, వారి సంతోషంలో పాలుపంచుకుంటారు అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి, పేదవారి కలలను దెబ్బతీసింది. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహనిర్మాణ శాఖను తిరిగి బలోపేతం చేసి, లక్షలాది పేదలకు గృహాల కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నాం" అన్నారు. ఈ మహత్తర గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి వాకాటి శ్రీహరి, ఇతర సహచర మంత్రులు, శాసనసభ్యులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఈ పరిశీలనలో టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వి డైవర్షన్ పాలిటిక్స్

## ఓ ఛానల్ ఇంటర్వ్యూ లో ఎంపీ వద్దిరాజు



**హైదరాబాద్ బ్యూరో, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రేవంత్ రెడ్డి రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టిన 21నెలల నుంచి కేవలం "డైవర్షన్ పాలిటిక్స్"మాత్రమే చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పోరాటాలు చేస్తున్న ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పట్ల బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కక్ష కట్టినట్లుగా వ్యవహరిస్తున్నాయని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అబద్ధపు, తప్పుడు ప్రచారాన్ని మొదలుపెట్టి,ఘోస్ కమిషన్ వేసి, సీబీఐ విచారణకు సిఫార్సు చేయడమంతా కూడా "డైవర్షన్ పాలిటిక్స్"లో భాగమేనని స్పష్టం చేశారు. అమెరికా పర్యటనలో ఉన్న ఎంపీ రవిచంద్ర వాషింగ్టన్ డీసీలో ఒక మీడియా సంస్థకిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ నాయకుల పట్ల కాంగ్రెస్, బీజేపీలు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్, బీజేపీలు కూడబల్కొని బీఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలకు దూరం చేయాలని కుట్ర చేస్తున్నాయన్నారు. "బీజేపీ నేతలు కాంగ్రెస్ వాళ్లను ఏమనరు, కాంగ్రెస్ నాయకులు బీజేపీ వాళ్ల గురించి ఏం మాట్లాడరు, ఆ రెండు పార్టీల నాయకులు బీఆర్ఎస్ ప్రముఖులను టార్గెట్ చేసి అబద్ధాలు ప్రచారం చేయడమే తమ పనిగా పెట్టుకున్నారు"అని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ. 80వేల కోట్లు వెచ్చిస్తే, లక్ష కోట్లు ఖర్చు చేసినట్లు,అప్పు 2 లక్షల 77 వేల కోట్లు మాత్రమేనని "కాగ్"పేర్కొన్నప్పటికీ, 7 లక్షల కోట్లు అని కాంగ్రెస్, బీజేపీల నాయకులు దుష్ప్రచారం చేస్తుండడం శోచనీయమన్నారు.ఫార్ములా ఈ-కార్ రేసులో, గొర్రెల కొనుగోళ్లలో కుంభకోణాలు చోటు చేసుకున్నట్లు,టెలిఫోన్ ట్యాపింగ్స్ జరిగినట్లు ఆ రెండు జాతీయ పార్టీల నాయకులు అబద్ధపు ప్రచారానికి ఒడిగట్టారని ఎంపీ వద్దిరాజు అన్నారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కార్, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందాయని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఈ పరిస్థితుల్లో తిరిగి ప్రజలు బీఆర్ఎస్, రాష్ట్రాన్ని సాధించి తన పదేళ్లలో బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన కేసీఆర్ వైపు చూస్తుండడంతో కాంగ్రెస్, బీజేపీ నేతలు దిక్కుతోచక "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతూ కాలక్షేపం చేస్తున్నారన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ ఇచ్చే విషయంలో కాంగ్రెస్ పాలకులకు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీల ఓట్లు దండుకునేందుకు హామీనిచ్చి ఆర్డినెన్సు, బిల్లు, జీవోల పేరుతో రేవంత్ రెడ్డి మభ్యపెడుతుండడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. బీసీలకు 42% రిజర్వేషన్స్ అమలు జరగాలంటే పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చాలనే విషయం తెలిసి కూడా కాంగ్రెస్ నేతలు మాయమాటలతో మోసగించారని ఎంపీ వద్దిరాజు ఆవేదన చెందారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో అన్ని విధాలా బీసీలకు సముచిత గౌరవం దక్కిందని, తెలంగాణ తొలి శాసనసభ సమావేశాల సందర్భంగా 2014 జూన్ 14వతేదీన బీసీలు, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ అమలు చేయాలంటూ తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. బీసీల సంక్షేమం, అభ్యున్నతి పట్ల బీఆర్ఎస్ నిబద్ధత కలిగి ఉన్నదని,బీసీ బిల్లు పార్లమెంట్ ముందుకు వచ్చినప్పుడు తమ అధినేత కేసీఆర్ మార్గదర్శనంలో రాజ్యసభలోని నలుగురు సభ్యులం సంపూర్ణ మద్దతునిస్తామని ఎంపీ రవిచంద్ర హామీనిచ్చారు. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా, అర్థంపర్థం లేని విమర్శలు చేస్తూ ప్రధాన ప్రతిపక్షాన్ని ఇబ్బందులు పాల్జేయాలని చూస్తే ప్రజలు సహించరని, బీఆర్ఎస్ కు తిరిగి పట్టం కట్టడం తథ్యమని ఎంపీ వద్దిరాజు సుస్పష్టం చేశారు.

## వాషింగ్టన్ డీసీలో పలు చారిత్రక ప్రదేశాల సందర్శన



**హైదరాబాద్ బ్యూరో, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులతో కలిసి వాషింగ్టన్ డీసీలో పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించారు. గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన మహాసభ సందర్భంగా ఎంపీ రవిచంద్ర అమెరికా వెళ్లిన విషయం తెలిసిందే. అమెరికా పర్యటనకు మొట్టమొదటి సారి వెళ్లిన ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు కోరుకంటి చందర్ (మాజీ ఎమ్మెల్యే), చల్లా హరిశంకర్, సాధుల సారంగపాణి, సంగని రజనీకాంత్ తదితరులతో కలిసి రాజధాని వాషింగ్టన్ డీసీలోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించారు. వారు అమెరికా కాంగ్రెస్ (పార్లమెంట్) బిల్డింగ్ (కేపిటల్ బిల్డింగ్), ఆ దేశ ప్రప్రథమ అధ్యక్షుడు జార్జ్ వాషింగ్టన్ గౌరవార్థం నిర్మించి ఆయనకు అంకితం చేసిన స్మారక చిహ్నం (ఎత్తైన స్థూపం),16వ అధ్యక్షుడు అబ్రహం లింకన్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మెమోరియల్, నేషనల్ మాల్ తదితర పర్యాటక స్థలాలు సందర్శించారు.

# రోడ్డెక్కిన బిఆర్ఎస్



**ఖమ్మం బ్యూరో, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కమిషన్ల పేరుతో, ఎంక్వైరీలతో కాలయాపన చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేస్తే ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని, అదేవిధంగా సిబిఐ పేరుతో బిజెపి-కాంగ్రెస్ లు కుట్రచేసి మా అగ్రనేత కెసిఆర్ ను టచ్ చేస్తే చూస్తూ ఊరుకోమని బిఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు ఆర్.జె.సి. కృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, టేకులపల్లి ఎఫ్.ఎస్.సి.ఎస్ చైర్మన్ బి.రెడ్డి నాగచంద్రారెడ్డి లు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు నిరసన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం ఖమ్మం జెడ్.పి సెంటర్లో పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో రోడ్డెక్కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్.. అంటూ ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఏళ్లు పోరాడి సాధించిన గౌరవం కెసిఆర్ ది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్లు పాలించినా తలాపున గోదారి పారుతున్న తెలంగాణ రైతులకు నీటి చుక్క ఇవ్వలేదు కానీ కేసీఆర్ రైతుల కోసం ప్రాణం పెట్టి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను నిర్మించారన్నారు. ఆ ప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రారంభ దశ నుండే కుట్రలు చేస్తోందన్నారు. ఇప్పుడు సీబీఐ పేరుతో కేసీఆర్ ని టార్గెట్ చేయడం చూస్తే బీజేపీ%-%కాంగ్రెస్ కలసి తెలంగాణపై దాడి చేస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రజలు వీరి కుట్రలను ఏ మాత్రం సహించరు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నాం" అని హెచ్చరించారు. ఈ సందర్భంగా పి.సి. గోష్ ఇచ్చిన నివేదికను చించి చెత్త బుట్టలో వేశారు. కొద్దిసేపటికే పోలీసులు బలవంతంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి టూ టౌన్, వన్ టౌన్, 3 టౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చెర్మన్ బచ్చు విజయ్ నగర కార్పొరేటర్లు మక్బూల్, దాదే అమృత, అల్లా రోస్లీనా, తోట గోవిందమ్మ, రామారావు, శీలంశెట్టి రమా వీరభద్రం, కూరాకుల వలరాజు, దండా జ్యోతి రెడ్డి, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, బుర్రి వెంకట్, పసుమర్తి రామ్మోహన్, తోట ఉమారాణి వీరభద్రం, ముక్కాల కమల రాజేష్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్, మాజీ మంత్రి అజయ్ కుమార్ పిఎ కిరణ్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, బి ఆర్ టీ యూ కార్మిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఎస్సీ అభివృద్ధి అధికారిగా జ్యోతి





**ఖమ్మం బ్యూరో, 02 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న గుడికందుల జ్యోతి ఫోరం ఖమ్మం జిల్లా తరపున మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ హాస్టల్స్ లో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, వర్షాకాలం తగు జాగ్రత్తలతో పనిచేయాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీ హెచ్ డబ్ల్యు ఎస్ ఫోరమ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, ఖమ్మం, మధిర, సత్తుపల్లి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు అబ్దుల్ రావూఫ్, కొత్త వెంకటేశ్వరరావు, వీరన్న, టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యురాలు విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం వైస్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, కోమలి, వసతి గృహ సంక్షేమ అధికారులు అస్రాఫ్ ఉన్నిసాబేగం, మురహరి, వేణు, స్వప్న, అంజిబాబు, శరత్ బాబు, వినోద, స్టాలిన్, నరేందర్, సునీత, వరలక్ష్మి, కృష్ణంరాజు, అనీఫూన్ తదితరులు పాల్గొన్నారు.